ప్రకాశం జిల్లా తేది:28.04.2024

ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మరియు ఓటు హక్కు ప్రాముఖ్యత, ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పిస్తున్న : పోలీస్ అబ్జర్వర్ శ్రీ హసీబ్ ఉర్ రెహమాన్ ఐపీఎస్ గారు మరియు ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ గరుడ్ సుమిత్ సునీల్ ఐపియస్ గారు

ప్రజలు ఎన్నికల వేళ గొడవలకు పాల్పడకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జమ్మూ కాశ్మీర్ నుండి వచ్చిన ప్రత్యేక పోలీస్ అబ్జర్వర్ శ్రీ హసీబ్ ఉర్ రెహమాన్ ఐపీఎస్ గారు సూచించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆదివారం త్రిపురాంతకం పోలీస్ స్టేషన్ పరిధిలోని మిట్టపాలెం మరియు ఒడ్డుపాలెం గ్రామాలను పోలీస్ అబ్జర్వర్ గారు మరియు జిల్లా ఎస్పీ గారు కలసి సందర్శించి ఓటర్లకు ఓటు హక్కు ప్రాముఖ్యత, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనే విషయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అబ్జర్వర్ గారు మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ధైర్యంగా, నిర్భయంగా పోలింగ్ రోజు తమ ఓటు వేయాలన్నారు. ఎన్నికల ప్రక్రియను స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించడంలో ఓటర్లు తమ వంతు పాత్రను పోషించాలని, గ్రామాలు/కాలనీలలో ఎన్నికల వేళ గొడవలు/అల్లర్లకు పాల్పడకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా పోలీసు వారికి సహకరించాలని కోరారు.

జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ మరియు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమన్నారు. ఎన్నికల నియమావళి పట్ల, ఎన్నికల్లో ప్రజల పాత్ర పట్ల అవగాహన కల్పించడం కోసం జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు, ప్రజల రక్షణ, భద్రతకు భరోసా కల్పిస్తూ పోలీసులు, పోలీసు స్వాట్ టీం, కేంద్ర బలగాలు ఫ్లాగ్ మార్చ్ (పోలీసు కవాతు), ఏరియా డామినేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి పౌరుడు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలన్నారు. ఎవరైనా అల్లర్లు సృష్టించినా, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా, ఓటర్లను ప్రలోభ పెట్టిన అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గారు హెచ్చరించారు.

ఎన్నికల నియమావళిపై అవగాహనతో కల్పించడంతో పాటుగా శాంతి భద్రతల పరిరక్షణకు, ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరిగినా ఎదుర్కొనేలా స్వాట్ టీము యాక్షన్ డ్రిల్ మరియు నిరాయుధ పోరాటం డ్రిల్ నిర్వహించింది. ముందుగా జిల్లా ఎస్పీ గారు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆదివారం అర్ధవీడు, తర్లుపాడు మరియు పెద్దారవీడు పోలీస్ స్టేషన్ల లిమిట్స్ లలో పలు గ్రామాలను సందర్శించి ఓటర్లకు ఓటు హక్కు ప్రాముఖ్యత, ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి మరియు ఎలక్షన్ సమయంలో ఏమి చేయవచ్చు/ఏమి చేయకూడదు అనే విషయాలపై ప్రొజెక్టర్ ద్వారా అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్పీ గారి వెంట మార్కాపురం డిఎస్పీ

బాలసుందరం, దర్శి డిఎస్పీ అశోక్ వర్ధన్, పొదిలి సిఐ డి.మల్లికార్జున, కంభం సీఐ రామకోటయ్య, వై.పాలెం సీఐ రాములు నాయక్, అర్ధవీడు ఎస్సై అనీత, తర్లుపాడు ఎస్సై సుధాకర్, పెద్దారవీడు ఎస్సై సైదులు, త్రిపురాంతకం ఎస్సై సాంబ శివయ్య మరియు తదితరులు ఉన్నారు.






